బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు డిమాండ్

విశాలాంధ్ర-సీతంపేట : భామిని మండలం, లివిరి గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి(45) భర్త త్రినాథ్ ప్రమాదవశాత్తు తేది 23.08.2025న ఉదయం 5:30 సమయంలో త్రాగు నీటి కోసం వంశధార నదికి వెల్లి ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడిపోయింది. పాలకొండ సబ్-కలెక్టర్ పవార్ స్వప్నల్ జగన్నాథ్ భామిని మండల తహసీల్దార్ సూచనలు మేరకు ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు వచ్చి వెతికినప్పటికి లక్ష్మి యొక్క మృతదేహం ఎక్కడ కూడా కనిపించలేదని కుటుంబికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు అని ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు లివిరి గ్రామానికి శుక్రవారం వెల్లి లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. లక్ష్మికి ముగ్గురు పిల్లలు ధనలక్ష్మి, రూప, శ్రీకాంత్ కలిగి ఉండి నిరుపేద కుటుంబంతో బాధపడుతున్నారని ఇంటికి పెద్ద దిక్కు అయిన తల్లి లక్ష్మిని కోల్పోయి చాలా బాధపడుతున్నారని వారి కుటుంబానికి ప్రభుత్వం తరపునుండి రూ 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి, ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కూరంగి గోపి నాయుడు, భామిని మండల కార్యదర్శి నిమ్మల చిన్నారావు, మరియు లివిరి గ్రామస్తులు నానాజీ, జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

1న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను సెప్టెంబర్ 1వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. పింఛన్ల పంపిణీపై శుక్రవారం డిఆర్డిఏ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకటవ తేదీన పింఛన్ పంపిణీకి మొత్తం సర్వం సన్నద్ధం చేయాలన్నారు. 40 శాతం పైగా అంగవైకల్యం వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, తదనుగుణంగా ఆన్లైన్లో అప్పీల్ చేసుకున్న వారికి పింఛను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చిన అప్పీల్‌లను విధిగా ఆన్లైన్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు గ్రామాల్లో స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతీ, యువకుల వివరాలను కౌశలం పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిరుద్యోగ యువతీ, యువకుల ధ్రువీకరణ పత్రాలు, ఇ మెయిల్, మొబైల్ వివరాలను నమోదు చేయాలని ఆయన చెప్పారు. నమోదు చేసిన అభ్యర్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి వారికి ఉపాధి కల్పించడానికి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.నాగభూషణ రావు, డిప్యూటీ కలెక్టర్ ఎస్ దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి విక్రయాలు చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : రైతులకు అవసరమైన ఎరువుల విక్రయాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడే చేయాలని ,అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవని, అలాగే రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని విజిలెన్స్ ఎస్సై రామారావు సూచించారు. మండల వ్యవసాయ అధికారులతో కలిసి శుక్రవారం పట్టణ మండల పరిధిలో గల ఎరువు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మండలంలోని నర్సిపురం ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని అలాగే నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు నివేదిక ఇవ్వాలన్నారు. పట్టణంలోని మన గ్రోమోర్‌తో పాటు జల్దు రామకృష్ణ ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి అశోక్ తో పాటు సిబ్బంది కన్నబాబు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఎఫ్ఏసి కమిషనర్‌గా శ్రీనివాసరాజు

'విశాలాంధ్ర వార్తకు స్పందన'

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపల్ కమిషనర్ (ఫుల్ ఎడిషనల్ ఛార్జ్)గా జె.శ్రీనివాసరాజును నియమిస్తూ సిడి ఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలుపడ్డాయి. 'ఈనెల జీతాలు డౌటే' ఇంచార్జ్ పాలనతో ఇక్కట్లు" అన్న వార్త శుక్రవారం విశాలాంధ్రలో వెలువడింది. గతంలో కమిషనర్ గా విధులు నిర్వహించిన సిహెచ్ వెంకటేశ్వర్లను అధికారులు సిడిఎంఏ కార్యాలయానికి సరెండర్ చేయటముతో ఈ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధుల నిర్వహిస్తున్న శ్రీనివాసరాజుకు ఇన్చార్జి బాధ్యతలు అధికారులు అప్పజెప్పారు. ఈ విషయంపై శుక్రవారం విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన వార్తకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ స్పందిస్తూ జిల్లా హెడ్ క్వార్టర్లో గల పార్వతిపురం మున్సిపాలిటీకి పూర్తిస్థాయిలో కమీషనర్‌ను నియమించాలని సిడిఎంఏ కార్యాలయానికి సిఫార్సు చేయటంతో ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసరాజును ఎఫ్ఏసి కమిషనర్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్ఏసీ బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మున్సిపల్ చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు జిల్లా ఉన్నతాధికారుల సలహాలు, కార్యాలయ సిబ్బంది సహాయ సహకారాలతో పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

స్వయం సాధికారత దిశగా ముందుకు సాగాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: అట్టడుగు వర్గాలుగా పరిగణించబడే దళిత, గిరిజనులు స్వయం సాధికారత దిశగా అడుగులు వేసినప్పుడే దేశ అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల శాసనసభ, లోక్ సభ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీల ప్రతినిధులతో భువనేశ్వర్‌లో ఈరోజు ప్రారంభమైన 2 రోజుల జాతీయ సదస్సులో ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ తరపున హాజరయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా గారి అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సులో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, విధానసభ స్పీకర్ సురామా పధే, కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జుయెల్ ఓరం, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. 2 రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై జరగనున్న చర్చలోదళిత, గిరిజనుల అభివృద్ధిపై ఆయన ఆలోచనలను పంచుకున్నారు.

సెప్టెంబర్ 3న పార్వతీపురంలో జాబ్ మేళా

జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య

విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా వచ్చే నెల 3వ తేదీన పార్వతీపురంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె. సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువుకొని 18 నిండి 30ఏళ్ల లోపు వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావచ్చున్నారు. సెప్టెంబర్ 3వ తేదీ ఉదయం 9 గం.ల నుంచి పార్వతీపురం శ్రీ సాయిరామ్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క జాబ్ మేళాకు 10 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని వివరించారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయో డేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 91772 97528, 89788 78557 నందు సంప్రదించాలని తెలిపారు.

ప్రొఫెసర్ గేదెల రవిని ప్రశంసించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం మారుమూల గిరిజన ప్రాంతం నుండి ఉన్నత విద్యను అభ్యసించి అసిస్టెంట్ ప్రొఫెసర్, డీన్, స్టూడెంట్స్ వెల్ఫేర్, ఆర్.జీ.యు. కె.టి, ఐఐఐటి శ్రీకాకుళం, మన్య ప్రగతి చైర్మన్. గేదెల రవికుమార్ ఐఐటీ గౌహతి నుండి పీహెచ్.డి పట్టా ఇటీవలకాలం, జూలై 2025లో అందుకున్న సందర్భంగా 29.08.2025, పార్టీ ఆఫీస్-నిమ్మడ గ్రామం, శ్రీకాకుళం జిల్లాలో, వ్యవసాయం, సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు, కింజరాపు అచ్చెన్నాయుడు విద్యా ప్రావీణ్యాన్ని కొనియాతూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

మన్యంలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పర్యటన

విశాలాంధ్ర-సీతంపేట : మండలం దోనుబాయ్ పోలీస్ స్టేషను శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను మరియు పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటడం జరిగిందని దోనుబాయ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మస్తాన్ తెలిపారు. ఈ పర్యటనలో పాలకొండ డిఎస్పి రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సామాన్యులకు సైతం తెలుగును వ్యవహారిక భాషగా కృషి చేసిన మహానుభావుడు గిడుగు రామ్మూర్తి అని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. అటువంటి మహనీయుడు ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం గొప్ప విశేషమని అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి అని అన్నారు. గిరిజన సవర బాషకు లిపిని అందించారని, వారి కృషి ఫలితంగా భాష పేరుతో దేవాలయం ఉండటం గర్వకారణమని ప్రశంసించారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామ్మూర్తి జయంతినే మాతృ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. తెలుగు వికాసానికి పాటుపడిన కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి చరిత్రలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారు కృషి చేసిన తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని, తెలుగు భాష చిరస్థాయిగా ఉండాలని ఆకాంక్షించారు. తెలుగులో ప్రబంధ, భక్తి, ఆధునిక కావ్యాలు ఉన్నప్పటికీ మనకున్న సాహితీ, కవి సంపదను కాపాడుకోవాలని అన్నారు. మనుషుల మధ్య తత్సంబంధాలు భాషతో పెరుగుతాయని, అటువంటి తెలుగును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తెలుగు పట్ల మక్కువ పెంచుకోవాలని, గ్రంథాలయాలకు వెళ్లి తెలుగుపై జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని, ప్రముఖుల రచనలను ఆస్వాదించాలని కోరారు. విద్యార్థుల కొరకు వచ్చే నెలా 5వ తేదీన తెలుగు మాస పత్రికను విడుదల చేయనున్నామని, అందులో విద్యార్థులకు అవసరమైన సమాచారంతో పాటు విద్యార్థుల రచనలు ఉంటాయని ప్రకటించారు. తొలుత విశ్రాంత తెలుగు పండితులు, రచయిత జి.గౌరినాయుడు గిడుగు రామ్మూర్తి తెలుగును వాడుక భాషగా సామాన్య ప్రజల్లోకి తీసుకువచ్చారని కొనియాడారు. జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ ఆలపించిన లితేనెల తేటల మాటలతో మన దేశ మాతను కొలిచెదమాలి గీతానికి, రచయిత చింతా అప్పలనాయుడు వినిపించిన కవితకు, మరో రచయిత మల్లిపూడి జగదీశ్వరరావు ఆలపించిన లిమా దేశం భారతదేశం గీతం, జీసీడిఓ భారతి ఆలపించిన తేనె కన్నా తీయనిది తెలుగు బాష గీతాలకు ఆహుతులు ముగ్దులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ డి.సీహెచ్.శర్మ తెలుగు బాష పట్ల ఔన్నత్యాన్ని తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కవులకు, రచయితలకు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై. నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా. ఎస్. భాస్కరరావు, ఐసీడిఎస్ పీడీ టి.కనకదుర్గ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, సిరికి స్వామినాయుడు, పక్కి రవీంద్రనాథ్, పాలకొల్లు రామలింగస్వామి, చందనపల్లి గోపాల్, పల్లా రోహిణి కుమార్, ఇతర జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

90 శాతం సబ్సిడీపై రాజ్మా విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-జీ.మాడుగుల : మండలకేంద్రంలో ఎంపీపీ లోంబోరి అప్పలరాజు చేతులమీదగా 90% సబ్సిడీపై రాజ్మా విత్తనాలు పంపిణీ .కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందించే 90% సబ్సిడీ పై వచ్చినటువంటి విత్తనాలు ఎవరైతే సాగు చేస్తారో వాళ్ల తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై షణ్ముఖరావు మాట్లాడుతూ. గంజాయి సాగు వద్దు సాంప్రదాయ పంటల ముద్దు. అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రైతులే కాబట్టి ప్రభుత్వం నుండి అందించే విత్తనాలు, మొక్కలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటారని తెలియపరిచారు. అలాగే మండల వ్యవసాయ అధికారి కే వరప్రసాద్ గారు మాట్లాడుతూ మన జి.మాడుగుల మండలంలోని 630 క్వింటాళ్ల వరకు రాజ్మా విత్తనాలు రావడం జరిగింది.. అలాగే మనకు ఉన్నటువంటి 18 గ్రామ సచివాలయాల్లోనూ లేదా రైతు సేవా కేంద్రాల్లోనూ అందుబాటులో ఉన్నాయి. అక్కడ ఉన్నటువంటి వ్యవసాయ సహాయకులను సంప్రదించి విత్తనాలు ఎవరైతే వేస్తారో వాళ్ల తీసుకొని సద్వినియోగం చేసుకుంటారని తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ ఈశ్వరరావు, ఎంపీటీసీ ఎం.విజయ్‌కుమారి, జి మాడుగుల గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కె.వి. ప్రసాద్, అలాగే లకే బాలయ్యదొర, ఎం.నారాయణ రాజు పాటి భీమ్‌బాబు వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులు అలాగే రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు భాషను పరిరక్షించుకుందాం

వ్యవహారిక భాషా ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి

పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యు.వి.గిరి

విశాలాంధ్ర-చింతపల్లి : వ్యవహారిక భాష ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని, ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం తెలుగువారి అదృష్టం అని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఉగ్రంగి వెంకటగిరి అన్నారు. తెలుగు భాష మరియు జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని చౌడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మహిళలు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ఆ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న తెలుగు, వ్యాయామ ఉపాధ్యాయులైన బేరిబేడి సన్యాసిరావు, బోండా శివకుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మాతృభాష అయిన తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రస్తుతం భాషలో జరుగుచున్న మార్పులు గూర్చి వివరించారు. దానితో పాటు క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవడానికి అత్యంత అవసరం అని, నేటి ఒత్తిడి జీవితంలో క్రీడలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నమ్మి సూర్యనారాయణ, తిలక్, ఏపీ సీపీఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గ్రామ పెద్దలు, పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, పాఠశాల విద్య కమిటీ వైస్ చైర్మన్ హిమజ, మహిళా సంఘం నాయకురాలు వరలక్ష్మి, పద్మ కుమారి, వసంత కుమారి, రమా కుమారి, లలిత తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల : మండలకేంద్రంలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాలలోని ఘనంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది అని ప్రిన్సిపాల్ టి.రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆ .కాలంలో తెలుగు సాహిత్యం అంత గ్రాంథిక భాషలో వ్రాయబడేది గ్రంథాల భాష బాగుంటుంది కానీ సాధారణ ప్రజలకు అది అర్థం కావడం చాలా కష్టం . పాఠశాలలో పిల్లలకు బోధనా కూడా అదే గ్రాంధిక భాషలో ఉండేది. దానివల్ల పిల్లలు పాఠాలు అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడేవారు అలాంటి సమయంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు ముందుకొచ్చారు. ఆయన గట్టిగా ఇలా చెప్పారు. ప్రజలు మాట్లాడేది వ్యవహారిక భాష చదువు కూడా అదే భాషలో ఉంటే అందరికీ సులభంగా అర్థమవుతుంది. అని ఆయన వ్యవహారిక భాష ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆయన కృషి వల్లే ఈనాడు మనం ఈ తెలుగు భాష మాధుర్యాన్ని పొందగలుగుతున్నాము. కావున ప్రతి ఒక్క విద్యార్థి తెలుగు చదవడం, రాయడం తప్పనిసరిగా క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పద్యాలు, శ్లోకాలు, గేయాలు, పొడుపు కథలు పసందైన మాటలతో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.

మద్దిగరువు నూతన మండలంగా ప్రకటిస్తే... బీరం పంచాయతీని జి.మాడుగుల మండలంలోనే ఉండాలి

విశాలాంధ్ర-జిమాడుగుల : మండలంలో గల బీరం పంచాయతీని మద్దిగరువు నూతన మండలంగా ప్రకటిస్తే అందులో చేర్చుతారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఒకవేళ అలా నూతన మండలంగా మద్దిగరువు ఏర్పడితే బీరం పంచాయతీ మాత్రం జి.మాడుగుల మండలం లోని ఉంచాలని శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేసుకుని సభలో పలు నిర్ణయాలు తీసుకున్నట్టు స్థానిక తాసిల్దార్ గిడ్డి రాజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు ఆ వినతి పత్రంలో ఈ విధంగా పేర్కొన్నారు మద్ది గరు వు మండలంలో బీరం పంచాయతీని చేరిస్తే అటు వైద్య సేవలు కోల్పోయే అవకాశం ఉందని జిమాడుగులు మండలంలో ఇప్పుడు ప్రస్తుతం ఉన్నందువలన జి మాడుగుల చేరుకోవాలంటే ఎనిమిది కిలోమీటర్లు , వస్తుందని మద్దిగరువు 15 కిలోమీటర్లు దూరం వస్తుందని వీటన్నిటినీ ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచుకొని జిమాడుగుల మండలంలోని బీరం పంచాయతీ కొనసాగేటట్టు చూడాలని సర్పంచ్ ఎం రత్నకుమారి తెలిపారు ఈ కార్యక్రమంలో పిసా అధ్యక్ష ఉపాధ్యక్షులు పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె. పద్మలత, ఎస్డిసి ఎంవిఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 121 వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రిని కలిసిన గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి

విశాలాంధ్ర-అనంతగిరి : విశాఖపట్నం జిల్లాలో పలు కార్యక్రమాలుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోస్టల్ బ్యాటరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సహకార సంస్థ ద్వారా అమలు చేస్తున్న పథకాల పురోగతి, గిరిజనులకు ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. ముఖ్యమంత్రి గిరిజన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, అవసరమైన సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన సమాజ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునిద్దాం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు ఇద్దామని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో శుక్రవారం ఆదికర్మ యోగి కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందడుగు వేసి సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక సౌకర్యాల కల్పనపై చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

ముమ్మరంగా వరి నాట్లు

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో గిరి రైతులు ముమ్మరంగా వరి నాట్లలో మునిగిపోయారు. మన్యంలో ఎక్కడ చూసినా వరి పొలాల్లో గిరి రైతులు వరినాట్లు వేస్తూ, అదేవిధంగా మరికొంతమంది జొన్న తోటల్లో జొన్నపొత్తులు విరుస్తూ, వేరుశెనగ సేకరిస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. రాబోవు రెండు మూడు రోజులు ఇదే వాతావరణం కొనసాగే అవకాశం ఉండడంతో వరి నాట్లను త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో కొన్నిచోట్ల వరి దమ్ములు, మరికొన్ని చోట్ల వరి నాట్లలో రైతాంగం బిజీ బిజీగా ఉంది.

నాలుగు కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఒడిశా రాష్ట్రం నుంచి అరకు మీదుగా విశాకు తరలించే గంజాయి పట్టుబడిందని స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపారు. మండలంలోని జైపూర్ కూడలిలో వాహనాల తనిఖీలు చేపడుతుండగా ఒడిశా నుంచి అరకువైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. జైపూర్ కూడలిలో రెండు ద్విచక్ర వాహనాల్లో గంజాయితో పట్టుబడిన ఆరుగురు ముద్దాయిలను అదుపులో తీసుకున్నామని చెప్పారు. ఆరుగురు ముద్దాయిల నుంచి నాలుగు కేజీల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి విలువ సుమారు 20వేలు ఉంటుందని చెప్పారు. నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా గిరిబాబు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెంకొత్త వీధి మండల వ్యవసాయ శాఖ అధికారిగా డి.గిరిబాబు శుక్రవారం మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం నుండి జీకే వీధి మండలానికి బదిలీపై వచ్చారు. అనంతరం అగ్రికల్చర్ అసిస్టెంట్లతో అన్నదాత సుఖీభవ, విత్తనాలు పంపిణీ వంటి అంశాలపై సమావేశంలో ఆయన మాట్లాడారు.

కుటుంబ కలహాలతో తండ్రిని హత్య చేసిన కొడుకు

విశాలాంధ్ర-కొయ్యూరు : కుటుంబ సభ్యుల మధ్య తరుచూ కలహాలు కారణంగా తండ్రి పై కోపగించిన కొడుకు తండ్రి తలపై చెక్క పీటతో కొట్టడంతో తండ్రి అక్కడ కక్కడే మృతి చెందినట్లు మంప ఎస్ఐ శంకరరావు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ తెలిపిన వివరాలిలా వున్నాయి. కొయ్యూరు మండలం యూ.చిడిపాలెం శివారు బొద్దుమామిడి లంక గ్రామానికి చెందిన కెచ్చేల లోవరాజు తండ్రి తన భార్యతో తరుచూ గొడవలు పడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బుదవారం రాత్రి అదే పరిస్థితిలో తన భార్యను కూర విషయంలో గొడవపడినట్లు తెలిపారు. దీంతో తన తండ్రిపై కోపగించిన కొడుకు లోవరాజు మరింత కోపాగ్నికి గురై తన తండ్రిని చంపాలని నిర్ణయించి ఒక చెక్క పీటాతో తండ్రి తలపై కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్టు ఎస్ఐ శంకరరావు తెలిపారు. తండ్రి బొద్దయ్యను హతమార్చిన (కుమారుడు) ముద్దాయి లోవరాజు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, నో పార్కింగ్ జోన్‌లపై దృష్టి సారించాలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి అని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు అన్ని వర్గాల వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నో పార్కింగ్ జోన్‌లపై దృష్టి సారించాలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమాచార నివేదికలను ఎప్పటికప్పుడు అందించి కేసులు పరిష్కార చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, వైద్య రవాణా తదితర శాఖలు పరస్పర సహకార సమన్వయంతో పని చేయాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని ప్రత్యేక తనిఖీలు ఏర్పాటు చేసి నివారించాలన్నారు.

గమాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-జి కే వీధి : రింతాడ పంచాయతీ మాజీ సర్పంచ్ ఏబులం గ్రామానికి చెందిన సాగిన రామారావు గురువారం మరణించారు. ఈ మరణ వార్త తెలుసుకొని శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు శుక్రవారం ఏబులం గ్రామంలో చేరుకుని సాగన రామారావు పార్థివదేహాన్ని పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, కొర్ర బాబి, వీరేంద్ర ప్రసాద్, మచ్చల మత్స్యరాజు, పాతూను లక్ష్మణ్, కంకిపాటి రామారావు, లమ్మసింగి రమేష్, బూసారి కృష్ణ రావు, కంకిపాటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాఫీ కాయ తొలుసు పురుగుపై కాఫీ రైతులకు అవగాహన

మండల హార్టికల్చర్ అధికారి అరుణకుమారి

విశాలాంధ్ర-జికే విధి : వంచుల పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో కాఫీ లైజన్ వర్కర్ ఆధ్వర్యంలో హెచ్ ఓ అరుణ కుమారి, ఎఫ్ సి మత్రి సిన్నారావు హాజరయ్యారు. ముందుగా కాఫీ తోటలను కాఫీ కాయలను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కాఫీ బెర్రి బొరర్ (కాఫీ కాయ తోలసు పురుగు) వర్షాకాలంలో కాపి గింజలుకు సోకుతున్నటు వంటి వ్యాధి గురించి వివరిస్తూ దానిని సకాలంలో నివరించగలిగితే ఆశాజనకంగా మంచి కాపీ కాయలు, పండ్లు, కాఫీ రైతులకు మంచి దిగుబడి వస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడ మధు కుమార్, లైజన్ వర్కర్ లోత గంగరాజు,అడపా విష్ణుమూర్తి, మూర్ల భూపతి, ప్రజలు, రైతులు, కాఫీ లైజన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-జి.కే.వీధి :రింతాడ పంచాయతీ మాజీ సర్పంచ్ ఏబులం గ్రామానికి చెందిన సాగిన రామారావు గురువారం మరణించారు. ఈ మరణ వార్త తెలుసుకొని శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు శుక్రవారం ఏబులం గ్రామంలో చేరుకుని సాగన రామారావు పార్థివదేహాన్ని పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, కొర్ర బాబి, వీరేంద్ర ప్రసాద్, మచ్చల మత్స్యరాజు, పాతూను లక్ష్మణ్, కంకిపాటి రామారావు, లమ్మసింగి రమేష్, బూసారి కృష్ణ రావు, కంకిపాటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై పరష్కార వేదిక

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సి.జి.ఆర్.ఎఫ్) తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ రంపచోడవరం డివిజన్ ఆధ్వర్యంలో ఆగష్టు 29వ తారీఖున రంపచోడవరం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో గల రాజవొమ్మంగి విద్యుత్ కార్యాలయములో విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. అక్కడ విద్యుత్ సమస్యల పరిష్కరానికి సీజీఆర్ఎఫ్‌ను ఎలా సంప్రదించాలి. అలానే విద్యుత్ భద్రత,సౌర విద్యుత్ గురించి చాలా విపులంగా తెలియజేసారు. ఈరోజు సమావేశం లో విద్యుత్ వినియోగదారుల నుండి 5 ఫిర్యాదులు స్వీకరిచడం జరిగింది,ఈ సమావేశమునకు (సి.జి.ఆర్.ఎఫ్) చైర్ పర్సన్ డా.బి.సత్యనారాయణ,సాంకేతిక సభ్యులు యస్ రాజుబాబు, స్వతంత్ర సభ్యులు యన్ మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి గాబ్రియేల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ యల్ సిహెచ్ పాత్రులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. గోపాలకృష్ణ పాల్గొని పలు విద్యుత్ సమస్యలు గురించి వివరించారు. ఈ సమావేశంలో రాజవొమ్మంగి ఏఈ శ్రీ కొంగర అబ్బాయి దొర, జెఈలు పోలేశ్వరరావు, సుదర్శన్, యల్ఐ వీరబాబు సిబ్బంది పాల్గొన్నారు.

మట్టిలో ఆణిముత్యం... వెంకటేష్

డీఎస్సీలో మూడు ఉద్యోగాలు సంపాదించిన యువ కిరణం వెంకటేష్

విశాలాంధ్ర-పాచిపెంట : చదువుకు పేదరికము అడ్డు కాదని నిరూపించాడు పాచిపెంటకు చెందిన సుత పల్లి వెంకటేష్. తల్లిదండ్రులు నిరుపేదలైనప్పటికీ తమ ఒక్క కొడుకును చదివించేందుకు పడిన శ్రమలు సాకారం అయ్యాయని తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. మెగా డీఎస్సీలో ఉమ్మడి జిల్లా పాచి పెంట మండలం, పాచిపెంట గ్రామానికి చెందిన సుతాపిల్లి వెంకటేష్, తండ్రి శ్రీనివాస రావు తల్లి తమ కష్టం ఫలించినందుకు ఆనందానికి అవధులు లేవు. ఏకంగా జిల్లాలో ఐదో ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించాడు. స్కూల్ అసిస్టెంట్ మరియు మోడల్ స్కూల్ మరియు గురుకుల పాఠశాలలో మూడు పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన ఘనత వెంకటేష్కు దక్కిందని గ్రామస్తులు తోపాటు ఆయన కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించి తన తండ్రి శ్రీనివాస రావు తల్లి చిన్నప్పటి నుండి కష్టం మీద కొడుకుని అంత ప్రయోజకుడునీ చేసిన ఘనత ఆయనకు దక్కిందని పలువురు అభినందించారు. ఆర్థికంగా వెనకబడినప్పటికీ వెంకటేష్ ని ఒకటో తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల్లో చదివించి ఇంటర్ డిగ్రీ తిరుపతిలో చదివించి పీజీ హైదరాబాదులో చదివించారు. అదేవిధంగా కర్నూల్ లో తెలుగు పండిట్ శిక్షణ పొందారు. డి ఎస్ సిలో జిల్లా లో ఐదో ర్యాంక్ సాధించి మూడు పాఠశాలల్లో ఉద్యోగం సాధించిన వెంకటేష్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

పాలకొండను జిల్లా చేయాలి : జిల్లా సాధన సమితి పిలుపు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండతో కలిపి పాలకొండకు ఆనుకొని ఉన్న మండలాలతో పాటు మొత్తం 14 మండలాలతో పాలకొండను జిల్లా చేయాలని పాలకొండ జిల్లా సాధన సమితి శుక్రవారం పిలుపునిచ్చింది. సాధన సమితి గౌరవ అధ్యక్షులు అయిన కనపాక చౌదరి నాయుడు సమావేశంలో మాట్లాడుతూ 32 జిల్లాలు ఏర్పాటుకై కూటమి ప్రభుత్వం మంత్రులు కమిటీ వేసింది.ఆ కమిటీ శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలుకు వస్తుంది(ఎప్పుడైనా రావచ్చు)కావున ఈలోపు గుంపుగా నైనా లేదా వ్యక్తులగానైన,గ్రామ పంచాయతీలు ద్వారా తీర్మానాలు చేసిన పత్రాలను,యువజన సంఘాల,మేధావులు నుండి జిల్లాల విభజనలో మీ అభిప్రాయాలను పొందుపరుస్తూ వినతి పత్రాలను ఇవ్వాలనుకున్నవారి నుండి గౌరవ సబ్ కలెక్టర్ పాలకొండ వారికి ప్రత్యక్షంగా స్వీకరిస్తున్నారు.ఈ అవకాశాన్ని కూడా ఉపయోగించవలసిందిగా జిల్లా సాధన సమితి మనవి చేస్తున్నది.అంతేకాదు ఈమెయిల్ ప్రసారమాధ్యమాల ద్వారా అలానే పోస్ట్ కార్డు ద్వారా ఈ కమిటీకి చేరే విధంగా ప్రతి ఒక్కరూ పంపించవలసిందిగా కోరుచున్నామన్నారు. దీనిని ప్రభుత్వమునకు చేరే విధంగా ప్రతి ఒక్కరికీ అనేక విధాలుగా ప్రసారమాధ్యమాలను ఉపయోగించి చేరవేయగలరని సాధన సమితి పిలుపునిస్తున్నదే.మీరు పంపవలసిన మెయిల్ ఐడీలు ఇందులో ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు జిల్లా సాధన సమితి కార్యదర్శి వందాన కూర్మా రావు, జిల్లా ట్రెజరర్ సబ్బ నానాజీ తదితరులు ఉన్నారు.

శభాష్ శ్రీనివాస్

డ్రాయింగ్ టీచర్ రుగడకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల పార్వతీపురంలో ఇటీవల డ్రాయింగ్ ఉపాధ్యాయునిగా విధులలో చేరిన రుగడ శ్రీనివాసరావు వినాయక చవితిని పురస్కరించుకొని పార్వతీపురం మన్యం కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ చిత్రాన్ని పెన్సిల్‌తో వేసి స్వయంగా అందజేశారు. స్వతహాగా పెయింటింగ్ లపై ఆసక్తి అయన పెన్సిల్‌తో వేసిన తన చిత్రాన్ని చూసి సంతోషం వ్యక్తం చేసిన అయన మాట్లాడుతూ ఈ చిత్రాన్ని గీయడానికి ఏ రకమైన పెన్సిళ్లు వాడావని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇదే విదంగా భవిష్యత్ లో మంచి మంచి చిత్రాలు వేసి అటు పాఠశాలకు ఇటు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని డ్రాయింగ్ టీచర్ శ్రీనివాసరావును కొనియాడారు.

పెరుగుతున్న శబరి గోదావరి నదుల వరద

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : గత వారం రోజుల క్రితం వచ్చిన శబరి గోదావరి నదులు వరద మరచిపోక ముందే శబరి గోదావరి నది శుక్రవారం అంతకంతకు పెరుగుతున్న వేళ రోడ్డు బ్లాక్ అయిన గ్రామాల్లో కంట్రీ బోట్స్ ఏర్పాటు చేశామని, లోతట్టు ప్రాంతాల్లో మైక్ ప్రచారం చేస్తున్నామని, స్థానికతహసీల్దార్ సరస్వతి, స్పష్టంచేశారు. శుక్రవారం తహసిల్దార్ సరస్వతి, మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బారీగా వరద రావడం భద్రాచలం దగ్గర అంతకంతకు గోదావరి పెరుగుతుందని లోతట్టు గ్రామాల ప్రజలకు మైక్ ప్రచారం ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తున్నామన్నారు. కన్నాయిగూడెం, చింతరేవుపల్లి, రామవరం, రామవరం పాడు, జల్లివారిగూడెం, ఏ.వి.గూడెం, తుష్టివారిగూడెం, వడ్డిగూడెం, శ్రీరామగిరి,పోచవరం,ఉప్పూరు, తదితర గ్రామాల్లో హై అలెర్ట్ చేశామని,వివరించారు.57 అడుగులు వరకు వరద రావచ్చని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పై అధికారులతో సూచనలతో సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రజలనుఅప్రమత్తం చేస్తున్నామని వివరించారు. ఎక్కడికక్కడ సిబ్బంది విధుల్లో ఉన్నారని ఓ ప్రకటనలో ఆమె తెలిపారు.

సీజనల్ వ్యాధులపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ప్రస్తుతం పొంగి ప్రవహిస్తూ వస్తున్న శబరి గోదావరి వరదలు, సీజనల్ వ్యాధులపట్ల రేఖపల్లి వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వర రావు నాయుడు స్తానిక రేఖపల్లి వైద్యులకు, సిబ్బందికి సూచనలను చేశారు. శుక్రవారం స్తానిక రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన జనరల్ వార్డును పరిశీలించి చిన్నపాప కు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందుల నిల్వలు ఉన్న గదిని పరిశీలించి, స్టాక్ రిజిస్టర్ను చూశారు. అలాగే రక్త పరీక్షా ల్యాబ్, డ్రెస్సింగ్ రూం, ప్రసూతిగది, జనరేటర్ రూం అన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు బాగుందని, సీజనల్ వ్యాధులపట్ల సిబ్బంది చేస్తున్న సేవలు బాగున్నాయని, అన్నీ రకాల సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని టెస్టులు ఉన్నాయని వివరించారు. జిల్లాలో వైద్యాది కారుల.బదిలీలు జరుగుతున్నాయని, త్వరలో కొత్త వైద్యులు రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని చెప్పారు. రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలతో పాటు టెక్నికల్గా స్టాఫ్ పనితీరు చాలా బాగుందన్నారు. బారీ వర్షాలు, వరదలు అన్నవరం వాగుపై చప్టా వరదలో కొట్టుకుపోవడంతో రోగుల(ప్రజల) ఇబ్బందులు తీర్చడం కోసం పెద్దమట్టపల్లిలో ఒక డాక్టర్ని ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని వివరించారు. అన్ని అత్యవసర మందులు వైద్య శాలలో అందుబాటులో ఉన్నాయని మందుల కొరత లేదని, గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని, వారం క్రితం క్లోరిన్ మాత్రలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చామనీ, రేఖపల్లి వైద్యులు, సిబ్బంది మంచిగా విధి నిర్వహణ చేస్తున్నారని, నెలకు దాదాపుగా 15 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఏం.&హెచ్.వో పుల్లయ్య, రేఖపల్లి వైద్యులు అనిల్ కుమార్, మహిళా వైద్యురాలు స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు... చదువే ముద్దు

- మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- ఎన్‌డిపిఎస్ కేసుల్లో చిక్కుకుని, జీవితాలు నాశనం చేసుకోవద్దు
- ఈగల్ బృందం సూచన

విశాలాంధ్ర-చింతపల్లి : డ్రగ్స్ వద్దు... చదువే ముద్దు అంటూ స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో " ఈగల్ "బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐజి వి.ఆకే రవికృష్ణ, ఎస్పీ కే.నగేష్ బాబు, ఈగల్ వారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో ఈగల్ బృందం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈగల్ ఇన్స్పెక్టర్ డి.నాగార్జున, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.లక్ష్మణ్‌కుమార్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు విద్య పైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. కానీ దురదృష్టవశాత్తు నేడు విద్యార్థులు డ్రగ్స్ మరియు గంజాయి వంటి మహమ్మారిని తీసుకుంటూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. దీనిని నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే గంజాయి రహిత సమాజం కోసం కృషి చేస్తుండడం అభినందనీయం అన్నారు. గంజాయి సాగు, రవాణా చేసినా, గంజాయి కలిగి ఉన్నా, గంజాయి తదితర వాటికి సహకరించినా, ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని, కావున వాటికి దూరంగా ఉండమని ఈసందర్భంగా హెచ్చరించారు. గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా వారిని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వమని, వారి వివరములను గోప్యంగా ఉంచబడునని సూచించారు. ఎన్ డి పి ఎస్ చట్టాలను గురించి వివరిస్తూ, వాటిలో చిక్కుకున్నట్లయితే అటువంటి వారి జీవితం ఎలా నాశనమవుతుందో వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని పిలుపునివ్వడం తో పాటు విద్యార్థులకు సైబర్ క్రైమ్ ను గురించి కూడా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులచే డ్రగ్స్ నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఈగల్ బృందం, పాఠశాల బోధన, బోధ నేతర సిబ్బంది వందల సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సం హిందీ విభాగాధిపతి కె.శైలజ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు గ్రామం లో 1863 ఆగస్టు 29వ తేదీన జన్మించిన గిడుగు వెంకట రామమూర్తి వ్యహరిక భాషోద్యమంలో పాల్గొని తెలుగు భాష సరళమైన ప్రజల వాడుక భాష గా అభివృద్ధికి కృషి చేసిన గొప్ప కవి, రచయిత అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్ప తనం, భావజాలం గొప్పదనన్నారు. హిందీ విభాగాధిపతి కె. శైలజ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి కృషి ఫలితంగా తెలుగు వ్యహరిక భాషగా, వాడుక భాషగా అందరికీ అందుబాటులోకి వచ్చింది. 1966లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగును అధికార భాష గా గుర్తించారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, యస్.అప్పనమ్మ, కె.శకుంతల, జి.హరతి, యం. నాగ మోహన్ రావు, జి.సాయి కుమార్, బి. శ్రీనివాస్ రావు, ఆర్. మౌనిక, యన్.ఆనంద్, మోనిక, వివిఎస్. మూర్తి, సంగం నాయుడు, శీనయ్య, కన్నయ్య, సుబ్బారావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతంపేట : మండలం పులిపుట్టి పంచాయితీలో గల భారతీ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ గిడుగు వెంకటరామమూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బౌరోతు శంకరరావు సంస్కృత పండితులు మరియు వాల్మీకి వనవాసి శ్రేయ సంస్థ అధ్యక్షులైన ఎస్పి పెంటయ్య మాస్టర్ అలాగే కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ నవీన్ సంకూరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

దుంబ్రిగుడ : మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాలల్లో తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ప్రధానంగా మండల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చాంద్ చిత్రపటాలకు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంప్రధానోపాధ్యాయులు కృష్ణారావు మాట్లాడుతూ తెలుగు భాష ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చాం

ఎస్సై వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో ఒంటరిగా తిరుగుతున్న గుర్తు తెలియని బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరిగిందని స్థానిక ఎస్సై వి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన అందించిన వివరాల ప్రకారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలలో గుర్తుతెలియని బాలుడు సంచరిస్తున్నట్లు స్థానికులు గమనించి సమాచారం ఇవ్వడంతో స్పందించి సిబ్బందితో కలిసి బాలుడిని తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి రెండు రోజుల పాటు తమ సంరక్షణలో ఉంచి బాలుడి వివరాలు సేకరించి అతని తల్లిదండ్రులను గుర్తించడం జరిగిందన్నారు. ఆ బాలుడు మర్రి రోశయ్య (వయసు 8 సంవత్సరాలు)గా, తండ్రి దావీదు, పెన్నేలకోట గ్రామం, కొయ్యూరు మండలానికి చెందినవాడని తెలుసుకొని వారిని పిలిపించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలుడు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరినందుకు సంతోషంగా ఉందని, ఈ విధంగా పిల్లలను విడిచిపెట్టి తల్లిదండ్రులు కనీసం సమీపంలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

పాలమామిడి పంచాయతీలో నకిలీ జనన ధృవీకరణ పత్రాలు మంజూరు!

విశాలాంధ్ర-జి.మాడుగుల : పాలమామిడి పంచాయతీలో నెలకొన్న సమస్యలపై పరిశీలన చేపట్టిన సర్పంచ్, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు పరిశీలించగా పంచాయతీ కార్యదర్శి కోల్లాన చిన్నం నాయుడు, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గమనించిన సర్పంచ్.,నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారని తెలిపిన పాల మామిడి పంచాయతీ సర్పంచ్ సురభంగి రామకృష్ణ.ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్, మరియు వార్డు మెంబర్లు పంచాయతీ సమస్యల పరిష్కార దిశ గా విధులలో బాగం గా ఇటీవల జనన మరణ వివరముల రికార్డులను పరిశీలించగా 2023 వ సంవత్సరంలో పాలమామిడి పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన కొల్లాన చిన్నమనాయుడు అదే సంవత్సరంలో కొంతమంది దగ్గర నుండి అత్యధికంగా డబ్బులు తీసుకుని మా పంచాయతీకి జిల్లాకి సంబంధంలేని ఇక్కడి జన్మించని వారికి మా పంచాయతీ పరిధిలో జన్మించారని మా పంచాయతీలో జూలై 2022 వరకు పనిచేసి బదిలీపై వెళ్లిన జే అచ్చం నాయుడు పంచాయతీ కార్యదర్శి , సంతకం ఫోర్జరీ చేసి ఆ సంతకంతో కొన్ని జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసారని అన్నారు. వీటిలో అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొంతలం గ్రామానికి చెందిన చెందిన ఊడి నానాజీ, ఊడి శివలక్ష్మి, కి జన్మించనీ అంతర్ రాష్ట్రానికి చెందిన పిల్లలని అక్రమంగా తరలించి వారికి పాస్పోర్ట్ కోసము ఫోర్జరీ సర్టిఫికెట్ సృష్టించి మోజేష్ నాయుడు పేరు మీద నకిలీ జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించాడని, మరియు అనకాపల్లి జిల్లా మునగపాక మండలం. తిమ్మరాజుపేట. గ్రామానికి చెందిన కాండ్రేగుల కుమార్ అప్పారావు. కాండ్రేగుల భారతి. తల్లితండ్రులుగా హర్యకాస్. పేరుమీద కొక్కిరేపల్లి పాలమామిడి పంచాయతీ లో జన్మించినట్లుగా నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు బదిలీపై వెళ్లిన జే అచ్చం నాయుడు పేరుతో జనన ధ్రువీకరణ పత్రాలు సృష్టించాడని అన్నారు. ఈ నకిలీ ధ్రువీకరణ పత్రాలలో ఒకటవ పేరు ఊడి నానాజీ శివలక్ష్మి దంపతులు ఇరువురు స్వయాన పంచాయతీ కార్యదర్శి కొల్లానా చిన్నం నాయుడుకు మేనమామ మేనత్త కావడం విశేషం. వీరికి పుట్టని బిడ్డలకు ఏజెన్సీ ప్రాంతంలో పుట్టినట్లుగా గిరిజనులుగా నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తూ అధిక మొత్తంలో డబ్బులను తీసుకుని అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. చిన్నమ నాయుడు చేస్తున్న అధికార దుర్వినియోగానికి గతంలో మాజీ ఎమ్మెల్యే పలుమార్లు హెచ్చరించిన, హెచ్చరికలను బేఖాతరు చేసి . అధికారుల సైతం కార్యదర్శిపై చర్యలు తీసుకోవాల్సింది, పోయి తమ వంతు సహాయంగా తనకు సాయం చేస్తూ అధికారి దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అన్నారు. అంతర రాష్ట్ర ముఠాలకు సాయం చేస్తూ మారుమూల ప్రాంతాలలో గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ మైదాన ప్రాంతానికి చెందిన వారికి గిరిజన ధ్రువీకరణ పత్రాలు మంజూరికి సహాయం చేస్తూ ఉన్న, అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి గా అధికార దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి అక్రమంగా చిన్నపిల్లలను తరలించిన వారికి ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి ,వారికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడాన్ని మాకు తెలియ వచ్చిందని ,మా పంచాయతీలో ఎవరు పుట్టినా చనిపోయిన ఆ వివరములు అన్ని మాకు సకాలంలో తెలుస్తాయని కానీ పై రెండు జననములు మా పంచాయతీలో జరగలేదని మరియు వారికి మా పంచాయతీ ప్రజలకి ఎటువంటి బంధుత్వము లేదని, వారు ఎప్పుడూ మా పంచాయతీకి రాలేదని మేము ధృవీకరిస్తున్నామని అన్నారు. ఈ నకిలీ సర్టిఫికెట్ల మీద విచారణ చేపట్టి ,పంచాయతీ కార్యదర్శి కొల్లానా చిన్నం నాయుడుని ,చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకుంటారని మా పంచాయతీ ప్రజల తరఫున మేము జిల్లా కలెక్టర్ కి, డిపిఓ , చంద్రశేఖర్. జిమాడుగుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చంద్రరావు, మహేష్

స్థానిక గిరిజన ఉద్యోగ భవనంలో ఏపీటీఎఫ్ ఎన్నిక
ఎన్నికల పరిశీలకుడు జీ సత్యనారాయణ

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) చింతపల్లి మండల నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక గిరిజన భవనంలో ఏపీటీఎఫ్ కార్యకర్తల సమక్షంలో ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి. సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కాకరి చంద్రావు, కిముడు మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే క్రమంలో మిగతా కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వంజరి రాజేశ్వరి, సులభం సత్యనారాయణ, కార్యదర్శులుగా బేర సత్యవతి, పి అచ్యుత్, పి ప్రసాద్, జి కామేష్, కార్యవర్గ సభ్యులుగా టీ దిబ్బ నాయుడు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రరావు మహేష్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గం ఎన్నికను పురస్కరించుకొని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేపూరు శశి కుమార్, జోనల్ కార్యదర్శి బౌడు గంగరాజు లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిర్విరామంగా పోరాడే సంఘం ఏపీటీఎఫ్ అని ఎప్పుడు ఉపాధ్యాయుల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, అదే క్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కూడా పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో కచ్చితంగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని ఉపాధ్యాయులపై యాప్ ల భారం తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు ఉపయోగించరాదని, పెండింగ్లో ఉన్న డిఏలు తక్షణమే మంజూరు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్ అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జే పుష్పరాజ్, రాంబాబు, కోటేశ్వరరావు, పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు

విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట పెద్దగడ్డ జలాశయములో ఈనెల 27న వినాయక చవితి రోజున చేపల వేటకు వెళ్ళి గల్లంతయిన జన్ని బాలరాజు (37) కోసం గురు శుక్రవారాలు కూడా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పాచి పెంట ఎస్ఐ వెంకట సురేష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు ఏపీఎస్పీ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది స్థానిక పోలీసులు డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు శనివారం కూడా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.